సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మంగళవారం 11 జూన్ 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# కవ్వించేనా... కడగండ్లు తీర్చేనా..?

**అనంతసాగరం (మేజర్ న్యూస్)**

**సోమశిల జలాశయం ఎగువ ప్రాంతాల్లో దట్టంగా మేఘాలు దర్శనమిస్తున్నాయి. గతంలో అమ్ముకుంటూ వచ్చిన కారు మబ్బులు కవ్వించి కాసేపట్లోనే కనుమరుగయ్యేవి. అయితే ఈసారి అవి స్థిరత్వాన్ని కలిగి అడపాదడ పా ఓ మోస్తారు వర్షాలతో ఆశాజనకంగా ఉంటున్న పరిస్థితి. వరద సైతం స్వల్పంగా ప్రారంభం అయ్యి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా రైతాంగం, అధికారులు సైతం హర్షం వ్యక్తపరుస్తున్న వైనం.**

## -ఆశాజనకంగా రుతుపవనాలు
## -జలాశయ లోతట్టున వర్షాలు
## -జిల్లా రైతాంగంలో హర్షం



సోమశిల జలాశయానికి మునుపెన్నడు లేనివిధంగా నైరుతి రుతుపవనాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వాస్తవానికి నైరుతి రుతుపవనాలు భారతదేశ మొత్తం మీద భారీ ప్రభావం చూపుతాయి.అయితే తిరోగమన రుతుపవనాలుగా పేర్కొంటున్న ఈశాన్య పవనాలు దక్షిణ ఆంధ్ర, చెన్నై నగరం, అండమాన్ నికోబార్ దీవులకు భారీ వర్షాలను తీసుకొచ్చే పరిస్థితి. అక్టోబర్ నవంబర్ మాసాలలో ఈ రుతుపవనాల ప్రభావం సోమశిల కు ప్రధాన వరద నీటి లభ్యత గా ఉంటుంది. ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం సోమశిల ప్రాజెక్టుకు ఊరట ఇవ్వడం గమనార్హం.జలాశయం ఎగువ ప్రాంతాల్లో కడప, కర్నూలు జిల్లాల్లో అల్పపీడన ద్రోని ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా కొండ తీర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జలాశయానికి వరద నీటి తాకిడి మొదలైంది.ఈ పరిస్థితి జిల్లా వాసుల, రైతాంగ భవిష్యత్తు నీటి కష్టాల కడగండ్లను తీర్చనున్నాయి. జలాశయంలో ప్రస్తుతం అట్టడుగుకు దిగజారి ఉన్న నీటి నిల్వకు ప్రస్తుత వరద జలాల చేరిక శుభ పరిణామనే చెప్పాలి.గతంలో లాగా కాక పరిస్థితులు ఇలాగే కొనసాగితే సోమశిల ప్రాజెక్టు మూలాధారంగా ఉన్న పలు ఆయకట్టుల సాగు రెండో పంటకు నీటి డోకా లేనట్టే. వాతావరణ శాఖ హెచ్చరించినట్టుగా ఈనెల 15వ తేదీ నుండి భారీ వర్షాలు ఉన్నాయన్న ప్రకటన నేపథ్యంలో అవి తోడు అయ్యి కలిసొస్తే ఈ సీజన్ పూర్తి అయ్యేనాటికి జలాశయంలో 40 నుంచి 50 టీఎంసీలకు నీటి నిల్వ చేరుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాది ఇదే సమయానికి చాలా సమయం లో 37.5 టిఎంసీల నీటి నిలువ ఉన్నది. ప్రస్తుతం కేవలం 7.8 టీఎంసీల నిల్వతో ప్రాజెక్ట్ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటుంది. 2006 తర్వాత ఇలాంటి దుర్భర పరిస్థితులను జలాశయం ఎదుర్కొనలేదు.గత ఏడాది నవంబర్ మాసం వరకు జలాశయానికి వరద నీటి తాకిడి ఊసే లేదు. ఆపై కూడా కేవలం 100 నుంచి 200 క్యూసెక్కుల నీటి చేరిక మాత్రమే జరిగింది. అయితే అనూహ్యంగా ఈసారి వర్షపు నీరు వరద రూపేనా సోమశిల కు సోమవారం నాటికి 3753 క్యూసెక్కులుగా ఉండటం హర్షించదగ్గ పరిణామం.జలాశయం లోతట్టిన ఆది నిమ్మయపల్లి వద్ద పెన్నా నదిలో ఉన్న గేజ్ పాయింట్ ప్రాజెక్టుకు ఎంత నీటిని విడుదల జరుగుతుందో తెలుపుతుంది. అయితే ఈలోగా ఉన్న కొండ వంకల ప్రాంతాల్లో కురిసిన వర్షాలు భారీగా పెన్నా నదిలోకి వచ్చి చేరే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో గతంలో అధికారుల అంచనాలకు, లెక్కలకు మించి వరద సోమశిల జలాశయానికి వచ్చి చేరిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రాజెక్టు సమీప ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో గతంలో కృష్ణా జలాల తో సంబంధం లేకుండానే జలాశయంలో నీటినిలువ పూర్తి సామర్థ్యానికి చేరువైన సందర్భాలు ఉన్నాయి. ఈ తరహా పరిస్థితుల పైన ప్రాజెక్టు అధికారులు ప్రస్తుతం అంచనాలు వేస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావం ఏ మేరకు సోమశిల జలాశయం కు ఉంటుందో అన్న ఆసక్తి జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉంది.

## నమ్మితే గుండెల్లో పెట్టుకునే నైజం బాలకృష్ణది - ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నెల్లూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి.. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు.. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడారు.. 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి తర్వాత.. కార్యకర్తలకు అండగా నిలబడింది కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అని ఆయన అన్నారు.. తాను కష్టకాలంలో ఉన్న సమయంలో శ్రీనివాసులు రెడ్డి ఎంతో అండగా ఉన్నారని

మిగతా 2లో

## లక్షలు వెచ్చించారు... లక్ష్యం మరిచారు

- అధికారుల ఉదాసీనత.-లక్ష్యానికి తూట్లు
- నిరుపయోగంగా సంపద సృష్టి కేంద్రం
- ఎరువుల తయారీ ఊసే లేదు



2లో...

## వైసీపీకి మేయర్ స్రవంతి జయవర్ధన్ రాజీనామా



2లో...

## జగనన్న లేఔట్ లో ఇల్లు కూల్చివేత



**ఉదయగిరి మేజర్ న్యూస్**దుత్తలూరు మండల పరిధిలోని ఏరుకుల్లు గ్రామ ఎస్సీ కాలనీ సమీపంలో వై సిపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన జగనన్న లేఔట్ లో నిర్మాణాలను సోమవారం అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి జెసిబి సహాయంతో కూల్చివేశారు ఇది నా స్థలమని గత ప్రభుత్వం దౌర్జన్యంగా ఆక్రమించుకుని జగనన్న లేఔట్లు వేసి ఇళ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టిందన్నారు దీంతో ఇళ్ల నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు స్థానికులు ముందు తెలిపారు ఈ విషయాన్నీగ్రామస్తులు రెవెన్యూ పోలీస్ అధికారులు సమాచారం అందించారు సమాచారం అందుకున్న వారు గ్రామానికి చేరుకుని ఇళ్లు కూల్చివేస్తున్న వ్యక్తితో పాటు యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు ఈ ఘటనపై కావలి డిఎస్పి వెంకటరమణా ఉదయగిరి సీఐ గిరిబాబు ఎస్ఐ ఉమాశంకర్లు సంఘటన స్థలాన్ని పరిశీలించి జరిగిన ఘటనపై వివరాలను సేకరిస్తున్నారు .

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## నమ్మితే గుండెల్లో పెట్టుకునే నైజం బాలకృష్ణది - ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

గుర్తు చేశారు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక అంతమొందించేందుకు ఎన్నో పోరాటాలు చేసామని అజీజ్ భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు.. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. బాలకృష్ణ మదిలో స్థానం సంపాదించుకోవడం ఆశామాషి కాదని.. అది కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కే సాధ్యమని ఆయన అన్నారు. కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి త్వరలో మంచి పదవి రాబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.. విద్యార్థి రాజకీయాల సమయంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వద్ద సాయం పొందిన వారందరూ ఇప్పుడు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు గా ఉన్నారని గుర్తు చేశారు.. జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఉండాలంటే శ్రీనివాసులు రెడ్డికి, అబ్దుల్ అజీజ్ కి పార్టీలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.. దానికోసం తాను కూడా సాయం చేస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు.. బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలని వేలాది మంది అభిమానుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.. ఆయన అభిమానం ప్రేమను సంపాదించుకోవడం తనకు పూర్వజన్మ సుకృతం అన్నారు.. వచ్చే ఏడాది పదివేల మందితో నత్తకి సెంటర్లో ఆయన జన్మదిన వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా నటించిన సినిమాల్లోని డైలాగులతో ప్రదర్శించిన వీడియోలు అందరిలో ఉత్సాహాన్ని నింపాయి.. చివరగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తనయుడు ప్రజయ్ సేనారెడ్డి మాట్లాడారు. బాలకృష్ణ వ్యక్తిత్వం అంటే తమ కుటుంబానికి ఎంతో ఇష్టమన్నారు.. తన తండ్రికి ఎలాంటి పదవులు లేని సమయంలోనే అక్కున చేర్చుకున్నారని గుర్తు చేసారు.. తన తండ్రిలోని నిజాయితీని బాలకృష్ణ గౌరవించి దగ్గరకు తీసుకున్నారని... బాలయ్య బాబు చేసే సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.. తన తండ్రి నమ్ముకున్న కార్యకర్తల కోసం తాను కూడా సేవా చేసేందుకు సిద్ధం అన్నారు.. వారంలో ఒకరోజు నిరుపేదల కోసం ఉచితంగా వైద్యం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన మాటిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మనాయుడు, కావలి టీడీపీ సీనియర్ నేత సుబ్బానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు సుజయ్ బాబు, జిల్లా ప్రధాన కిషోర్, కాకు మురళి రెడ్డి ముఖ్య నేతలు మాట్లాడారు పాల్గొనవారు.ఫాన్స్ జిల్లా అధ్యక్షులు వై. రవి, బాష, గిరి, టిడిపి నగర అధ్యక్షులు మావిడల మధు, టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీకి మేయర్ స్రవంతి జయవర్ధన్ రాజీనామా

**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్ )** నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయ వర్ధన్ వైయస్సార్సీపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం కార్పొరేషన్ లోని తన ఛాంబర్ లో ఆమె భర్త జయవర్ధన్ తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించి రాజీనామా చేస్తున్నట్లు మేయర్ దంపతులు ప్రకటించారు. అనంతరం మేయర్ దంపతులు మాట్లాడుతూ గతంలో అధికార వైసిపి నేతల బెదిరింపులు, ఒత్తిళ్లను తట్టుకోలేక రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని వదిలి వైసీపీలోకి తప్పని పరిస్థితుల్లో చేరవలసి వచ్చిందని మేము వైసీపీ పార్టీలో కొనసాగుతున్నా మాకు రాజకీయ బిక్ష పెట్టిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎప్పుడు విమర్శించలేదని మేయర్ దంపతులు స్పష్టం చేశారు . కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మమ్మల్ని పెద్ద మనసుతో క్షమించి కుటుంబ పెద్దల మమ్మల్ని అక్కున చేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు అవసరం అయితే శ్రీధర్ అన్న కోసం మేయర్ పదవికి కూడా రాజీనామా చేసేందుకు తాను సిద్ధమేనని మేయర్ స్రవంతి తెలియజేశారు

# లక్షలు వెచ్చించారు... లక్ష్యం మరిచారు

**కొండాపురం ,మేజర్ న్యూస్ ::** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూహారోజూ తడి, పొడిచెత్త సేకరించి వ్యర్థాలతో ఎరువు తయారు చేసి ఆ ఎరువును రైతులకు విక్రయించి గ్రామ పంచాయితీలకు అదనపు ఆదాయం తేవాలనే లక్ష్యంతో సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి రేకులతో షెడ్లు వేసి, ఎరువు తయారీ కొరకు అరలను ఏర్పాటు చేసి సంపద సృష్టి కేంద్రాలు నిర్మించారు. చెత్త సేకరణ,ఎరువు తయారీ కొరకు ప్రత్యేకంగా కార్మికులను నియమించారు. చెత్త సేకరణ కొరకు రిక్షాలు, తడి పొడి చెత్త వేరు చేసేందుకు ఇంటింటికి రంగు డబ్బాలు అందజేశారు. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు వీధి వీధి తిరుగుతూ చెత్త సేకరించి ఆ చెత్తను సంపద సృష్టి కేంద్రానికి తరలించిహెరువు తయారు చేయడం జరగాలి. ఆ ఎరువులు స్థానిక రైతులకు విక్రయించాలి. దీంతో గ్రామపంచాయతీకి అదనపు ఆదాయం అందుతుంది.అయితే మండల కేంద్రమైన కొండాపురం భీమవరపాడు రేణమాల పార్లపల్లి గ్రామంలో చెత్త నుండి చంపద కేంద్రం మొండి గోడల దర్శనమిస్తున్నాయి ఈ విషయంపై పరిమారులు స్థానిక మండల స్థాయి అధికారులు తెలియజేయపరిచిన నిమ్మక నిరీత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శికులు అంటున్నారు అలాగే చెత్త నుండి సంపదహొతయారీ కేంద్రం అధికారుల ఉదాసీనతతో లక్ష్యానికి దూరమైంది. 2016లో రూ.6.63 లక్షలు ఖర్చు చేసి ఎరువు తయారీ కేంద్రాన్ని కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. మొదట్లో ఎరువు తయారీ బాగానే ఉన్నా ప్రస్తుతం ఆ ఊసే లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో లక్ష్యానికి తూట్లు పడుతోంది. పారిశుధ్య కార్మికులు తోపుడుబండ్లపై రోజు చెత్త సేకరించి సంపద సృష్టి కేంద్రానికి తరలించకుండా ఊరికి దూరంగా పారవేసి నిప్పు పెడుతున్నారు. దీంతో సంపద సృష్టి కేంద్రం నిరుపయోగంగా మారిపోయింది. అపరిశుభ్ర పరిసరాలతో అలంకారప్రాయంగా దర్శనమిస్తుంది. ఎరువు తయారీ నిలిచిపోవడంతో గ్రామపంచాయతీకు అదనపు ఆదాయం అందడం లేదు. విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంపద సృష్టి కేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకుని రావాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# హాస్టల్ పునర్నిర్మాణంలో పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిది ఆర్ ఐ ఓ డాక్టర్ ఎ శ్రీనివాసులు

**నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్)** డీకే డబ్ల్యూ కళాశాల పూర్వ విద్యార్థుల సహకారంతో హాస్టల్ పునర్నిర్మాణం చేరటం అభినందనీయమని పూర్వ విద్యార్థుల సహకార మరువలేనిదని దొడ్ల కౌసల్యమ బాలిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు కొనియాడారు సోమవారం నెల్లూరు నగరంలోని డీకే డబ్ల్యూ కళాశాలలో నెలరోజుల కాలంలో పూర్వ విద్యార్థులు అందించిన ఏడు లక్షలు కలుపుకొని సుమారు 8 లక్షల 50 వేల రూపాయల పనులు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గత మూడు సంవత్సరాల లో హాస్టల్ లో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సంస్కరణ గురించి డిప్యూటీ వార్డెన్ జీ కరుణ కుమార్ వివరించారు ఇంచార్జ ప్రిన్సిపాల్ కే కొండయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ స్టడీ అవ్వాలని నిర్వహణ వంటి అంశాలలో చేపడుతున్న చెల్లెల గురించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వివరించారు ఈ సమావేశంలో హాస్టల్ కమిటీ మెంబర్లు శ్రీదేవి రమాదేవి రేవతి లతో పాటు కళాశాల పూర్వ విద్యార్థినిలు పర్యావరణ వేత్త మాజీ



కళాశాల అధ్యాపకురాలుకాటూరి కుసుమ కుమారి, న్యాయవాది జక్కా శేషమ్మ, డాక్టర్ ఎన్ జయలక్ష్మి, ఇందూరి సుజాత డాక్టర్ ప్రసన్న, ప్రమీల, పూర్ణచంద్రకుమారి, కృష్ణ తులసి, శ్రీ లక్ష్మీ, విజయలక్ష్మి, సిహెచ్ సుజాత, సుధారాణితోపాటు లెక్చరర్ వెంకటేశ్వర్లు, రవీంద్రనాథ్, రమణారెడ్డి, శ్రీధర్, వెంకట్రావు, విద్యార్థిని లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జొన్నవాడలో తెలుగుదేశం విజయోత్సవం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** మండలంలోని జొన్నవాడ గ్రామంలో సోమవారం విజయోత్సవ ర్యాలీ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథులుగా బుచ్చిరెడ్డిపాలెం రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.సర్పంచ్ పెంచలయ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా జొన్నవాడలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు, జొన్నవాడ లో భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బత్తల హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఘన విజయాన్ని అందించిన ప్రజలు వైసిపి పార్టీని భూస్థాపితం చేశారని దుయ్యబట్టారు. పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని దోచుకుంటూ హింసాత్మక వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. వేమిరెడ్డి దంపతులను అఖండ మెజార్టీతో గెలిపించిన కోవూరు నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలిపారు. గొల్లనపల్లి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు వేమిరెడ్డి దంపతులను అఖండ మెజార్టీతో గెలిపించిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో చంద్రన్న పాలనలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం దిశగా ముందుకెళ్తుందని తెలిపారు. జొన్నవాడలో భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే లో తెలుగుదేశం పార్టీ పాటలు జనసేన పార్టీకి సంబంధించిన పాటలతో బాణాసంచా కాల్చుకుంటూ ర్యాలీ హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ముంగర సుధాకర్, సింగిరి ప్రసాద్, గద్ది నరసింహారావు, శ్రీశైలం శ్రీధర్ స్వామి, మద్దిశెట్టి సీనయ్య, కందికట్టు పెంచలయ్య, కందికట్టు సుబ్బారావు, పురిని హరినాథ్, కొత్తపట్నం వెంకటరత్నం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నాయకులు ముంగర మల్లయ్య, కందికట్టు సతీష్, వీరభద్రయ్య, రాగాల ప్రసాద్, సింగరి కిష్టయ్య, కొత్త కొత్తపట్నం ప్రసాద్, సింగిరి పవన్ కళ్యాణ్, మనోజ్, మద్దిశెట్టి వీరస్వామి, చింతపంంటి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 11 జూన్ 2024

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మే 13 - మే 19**

- గాజాలో ఐక్యరాజ్య సమితి తరఫున విధులు నిర్వహిస్తున్న భారత మాజీ సైనికాధికారి కల్నల్ అనిల్ వైభవ్ కాలే ఐరాస వాహనంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ఐక్యరాజ్య సమితి విచారం వ్యక్తం చేసింది.
- కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో భారత్, పాక్, బంగ్లాదేశ్ విద్యార్థులపై దాడులు జరుగుతున్నాయి. స్థానికులు వైద్య కళాశాలల హాస్టళ్లపై విరుచుకు పడటంతో ముగ్గురు పాక్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. భారత విద్యార్థులతో సహా మరి కొందరు గాయపడ్డారు.
- తైవాన్ పార్లమెంట్ లో ఎంపీలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి తీవ్ర గందరగోళం సృష్టించారు.
- సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ వల్ల వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు.
- అత్యంత తక్కువ ఉష్ణోగ్రతల వద్ద మెదడు కణజాలాన్ని గడ్డకట్టేలా చేసి, తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చేలా చేయడానికి సాయపడే క్రయోజెనిక్ ఫ్రీజర్‌ను చైనాలోని ఫుడాన్ వర్సిటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీనికి 'మేడీ'గా నామకరణం చేశారు. మేడీ ఫ్రీజర్ నుంచి తీసిన అనంతరం మెదడులోని నాడీవ్యవస్థ పాడవ్వకుండా ఉండటమే కాకుండా గతంలో పనిచేసినట్టుగానే అన్ని విధులను నిర్వహిస్తున్నట్టు పరిశోధనలకు నేతృత్వం వహించిన ప్రొఫెసర్ చిచెంగ్ షో చెప్పారు.
- పర్యావరణ పరిరక్షణకు అవిరళ కృషి చేసిన వ్యక్తులకు పదేళ్ల బ్లూ రెసిడెన్సీ వీసాను మంజూరు చేయనున్నట్లు యూఏఈ ప్రకటించింది. సముద్ర జంతుజాలాలు, భూమిపై ఉండే జీవావరణ వ్యవస్థలు, వాయు నాణ్యత, సుస్థిత సాంకేతికత తదితర రంగాల్లో కృషి చేసిన వారికి ఈ వీసాలు మంజూరు చేస్తారు.
- సింగపూర్ నాలుగో ప్రధానిగా ఆర్థికవేత్త లారెన్స్ వాంగ్ (51) ప్రమాణస్వీకారం చేశారు.
- గూగుల్‌కు పోటీగా కృత్రిమ మేధస్సుతో కూడిన సెర్చ్ ఇంజిన్ 'చాట్ జీపీటీ ఏఐ'ను త్వరలో ఆవిష్కరించబోతున్నట్టు 'ఓపెన్ ఏఐ' ప్రకటించింది.
- ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ గల్లంతైంది. తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్ సరిహద్దుల్లో ఓ డ్యామ్ ప్రారంభోత్సవానికి హెలికాప్టర్‌లో బయలుదేరారు.
- స్లోవేకియా ప్రధాన మంతరి రాబర్ట్ ఫికోపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఫికో తీవ్రంగా గాయపడ్డాడు.
- రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండురోజులు చైనాలో పర్యటించారు.

## రాష్ట్రీయం

- రోదసిలోకి వెళ్లిన తొలి భారతీయ పర్యాటకుడిగా గోపి తోటకూర రికార్డు నెలకొల్పారు. 1984లో భారత సైన్యానికి చెందిన వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ రోదసిలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర నమోదు చేశారు. ఆ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా గోపి తోటకూర రికార్డు నెలకొల్పారు.
- విదేశీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లండన్ కు చేరుకున్నారు.
- ఏపీలో ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ వాయిదా పడింది. గ్రామ, వార్డు సచివాలయాలకు ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియను నిలిపివేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసే పేరుతో వైసీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ అనంతరం పలు చోట్ల చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలపై భారత ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవాహర్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ కు సమన్లు జారీ చేసింది.
- తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీఎస్ బదులుగా టీజీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.






## జాతీయం

**మే 13 - మే 19**

- లోక్‌సభ ఎన్నికల్లో మొదటి నాలుగు దశల్లో 66.95 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం వెల్లడించింది. మొత్తం 97 కోట్ల ఓటర్లలో 45.10 కోట్ల మంది ఓటు వేశారు. నాలుగో దశలో 69.16 శాతం పోలింగ్ (2019 ఎన్నికల కంటే 3.65 శాతం ఎక్కువ) నమోదైంది. మొదటి దశలో 66.14 శాతం (గత ఎన్నికల్లో 69.64 శాతం), రెండో దశలో 66.71 శాతం (గతంలో 69.64), మూడో దశలో 65.68 శాతం (గతంలో 69.64) పోలింగ్ నమోదైంది.
- ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై దౌర్జన్యం చేశారన్న ఆరోపణలపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- అమర్‌నాథ్ యాత్ర కోసం 65,000 మందికిపైగా భక్తులు పేర్లు నమోదు చేసుకున్నారు. వచ్చే నెల 29 నుంచి ఈ యాత్ర ప్రారంభం కాబోతున్నది.
- ప్రముఖ బ్యాంకర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నారాయణ్ వఘుల్ (88) చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.
- కోవాగ్జిన్ తీసుకున్న ఏడాది తర్వాత 30 శాతం మందిలో ఆరోగ్య సమస్యలు వచ్చినట్లు బీహెచ్‌యూ నివేదిక పేర్కొంది. ఐతే ఈనివేదిక శాస్త్రీయతపై పలు సందేహాలు వ్యక్తమౌతున్నాయి.
- పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) కింద తొలిసారి 14 మందికి భారత పౌరసత్వ సర్టిఫికెట్లు అంద జేశారు.



- భారత ఫుట్‌బాల్ జట్టు దిగ్గజం సునీల్ ఛెత్రి కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.
- బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత సుశీల్ కుమార్ మోదీ(72) కన్నుమూశారు. గత కొన్ని నెలలుగా ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.
- ఛత్తీస్‌గఢ్‌లో సెమ్రా ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు.
- మనీల్యాండరింగ్ కేసులో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.
- ఎలోర్డా బాక్సింగ్ టోర్నీలో నిఖత్ జరిన్, మీనాక్షి పసిడి పతకం సాధించారు. అనామిక(50కిలోలు), మనీశ(60కిలోలు) రజత పతకాలు సాధించారు. యైెఫబాసింగ్, అభిషేక్, విశాల్, గౌరవ్ చాహాన్, సోను మంజు, షలకసింగ్, మోనిక కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మొత్తంగా భారత్ 12 పతకాలు సాధించింది.
- దేశంలో కొత్త, పాత పార్లమెంట్ భవనాల సెక్యూరిటీ బాధ్యతను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(CISF)కు అప్పగించారు. మే 20వ తేదీ నుంచి 3 వేల 300 మంది సీఐఎస్‌ఎఫ్ సిబ్బందిని పార్లమెంట్ భద్రతకు వినియోగించనున్నారు.
- గత డెబ్బయి ఏళ్లుగా చేతిలో బాంబులు పెట్టుకొని బెదిరించిన పాకిస్థాన్ ఇప్పుడు భిక్షాపాత్ర పట్టుకొని తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లగా కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు.
- తూత్తుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పాటుకానున్న చోట 1,500 ఎకరాల్లో 'స్పేస్ పార్క్' నిర్మాణం కోసం ఇస్రోతో తమిళనాడు ప్రభుత్వ నిర్వహణలోని 'టిడ్కో' ఒప్పందం కుదుర్చుకుంది
- భారత తొలి ప్రధాని నెహ్రూ హయాంలోనే చైనా దురాక్రమణకు దేశ భూభాగాన్ని కోల్పోయామని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.
- ఇటీవలే సింగపూర్, హాంకాంగ్‌లో నిషేధానికి గురైన భారత్‌కు చెందిన మసాలాల కంపెనీలు ఎవరెస్ట్ , ఎండీహెచ్ కంపెనీలపై తాజాగా నేపాల్ కూడా బ్యాన్ విధించింది.
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన విషయంలో ప్రత్యేక మినహాయింపు ఇవ్వలేదని సుప్రీంకోర్టు పేర్కొంది.
- సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఎన్నికయ్యారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

### యూపీఎస్సీ సీడీఎస్ (2) 2024 నోటిఫికేషన్

యూపీఎస్సీ ప్రతీయేట ఆర్మీ, నేవీ, ఏయిర్ ఫోర్సుల్లో ఉద్యోగ నియామక పరీక్షలకై నిర్వహించే కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్ఈ) 2024-25 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో ఎంపికైన వారికి శిక్షణ అనంతరం త్రివిధ దళాల్లో ఆకర్షణీయ వేతనంతో ఉద్యోగావకాశం కల్పిస్తారు. డిగ్రీ అర్హత కలిగిన అవివాహిత పురుషులు, మహిళలు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. యూపీఎస్సీ- కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (2), 2024 ద్వారా మొత్తం 459 ఖాళీలను భర్తీ చేయనున్నారు.



మిలిటరీ అకాడెమీ, ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడెమీ పోస్టులకు ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉంటే సరిపోతుంది. నేవల్ అకాడెమీ ఉద్యోగాలకు మాత్రం ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణులై ఉండాలి. ఎయిర్ ఫోర్స్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివి ఉండాలి. అలాగే ఓటీఏ ఎస్ఎస్‌సీ నాన్ టెక్నికల్ పోస్టులకు మాత్రమే మహిళలు దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాసిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇండియన్ మిలటరీ అకాడెమీ, నేవల్ అకాడెమీల పోస్టులకు జులై 2, 2001 నుంచి జులై 1, 2006 మధ్య జన్మించి ఉండాలి. ఎయిర్ ఫోర్స్ అకాడమీ పోస్టులకు జులై 2, 2001 నుంచి జులై 1, 2005 మధ్య పుట్టినవారు అర్హులు. ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ పోస్టులకు జులై 2, 2000 నుంచి జులై 1, 2006 మధ్య జన్మించి ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మే 15 నుంచి జూన్ 4, 2024వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు సమయంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు ఎటువంటి ఫీజు చెల్లించవల్సిన అవసరం లేదు. మిగిలిన కేటగిరీలకు చెందిన వారు రూ.200 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. రాత పరీక్ష సెప్టెంబర్ 1, 2024 ఉంటుంది.

**విభాగాల వారీ ఖాళీల వివరాలు**

ఇండియన్ మిలిటరీ అకాడమీ(ఐఎంఏ), డెహ్రాడూన్- 100
ఇండియన్ నేవల్ అకాడమీ(ఐఎన్ఏ), ఎజిమల- 32
ఎయిర్ ఫోర్స్ అకాడమీ(ఏఎఫ్ఏ), హైదరాబాద్- 32
ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై (మద్రాస్), ఓటీఏ ఎస్ఎస్‌సీ మెన్ నాన్ టెక్నికల్- 276
ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ, చెన్నై (మద్రాస్), ఓటీఏ ఎస్ఎస్‌సీ ఉమెన్ నాన్ టెక్నికల్- 19.

### టీఎస్ ఎప్‌సెట్ పరీక్షల ఫలితాలు..



టీఎస్ ఎప్‌సెట్ పరీక్షలలో అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 89.66 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 74.98 శాతం ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశ పరీక్షలకు 91,633 మంది విద్యార్థులు హాజరు కాగా, 82,163 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,80,424 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ వారం రోజుల్లో విడుదల చేస్తారు. టీఎస్ ఎప్‌సెట్ పరీక్షలలో ఇంజినీరింగ్ విభాగంలో సతివాడ జ్యోతిరాధిత్య శ్రీకాకుళం, గొల్లలేఖ హర్ష కర్నూల్,అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ఆలూరు ప్రణీత,అన్నమయ్య జిల్లా, నగుదశారి రాధాకృష్ణ విజయ నగరం తొలి రెండు స్తానాలు సాధించారు.

### సీపీగెట్ -2024

తెలంగాణరాష్ట్రంలో పీజీ ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) - 2024 నోటిఫికేషన్ విడుదలైంది. సీపీగెట్ రిజిస్ట్రేషన్స్ మే నెల 18 నుంచి ప్రారంభమయ్యాయి. జూలై 5 నుంచి ఈ పరీక్షలను ఆన్‌లైన్‌లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తారు. దరఖాస్తులు, ఇతర వివరాల కోసం www.osmania.ac.in, www. ouadmissions. com, www.cpget.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

### తెలంగాణ ఈసెట్ ఫలితాలు

తెలంగాణ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఈసెట్)-2024 ఫలితాలు విడుదలయ్యాయి. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి ర్యాంకు కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొత్తం 23,330 మంది పరీక్ష రాయగా, 22, 365 మంది క్వాలిఫై అయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి




## ఎంపీపీ పద్మజా రెడ్డి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాబోయే విద్యా సంవత్సరంలో మండలంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఏఎస్పేట మండల ఎంపీపీ బోయిళ్ళ పద్మజా రెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మలు పేర్కొన్నారు సోమవారం ఏ ఎస్ పేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మజా రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ జ్యోతి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు 70 మంది విద్యార్థులకు పైగా 500 మార్కులు పైగా సాధించినట్లు తెలిపారు అలాగే ఈ ఏడాదికి సంబంధించి విద్యార్థులకు విద్యా కానుక పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు అన్ని వచ్చి ఉన్నాయని త్వరలో అన్ని పాఠశాలలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే విధంగా ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు పి ఆర్ ఏఈ ఖాదర్ మస్తాన్ మాట్లాడుతూ మండలంలో సచివాలయాలు ఆర్ బి కే విలేజ్ క్లినిక్ భవనాలు కొన్ని పూర్తి చేయడం జరిగిందని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అంగనవాడి సెంటర్ల ద్వారా తల్లులు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని తెలిపారు అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని పలు పంచాయతీలలో ఇప్పటికే పనులు ప్రారంభించడం జరిగిందని మరికొన్ని పంచాయతీలలో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు సుమారు 45 వేల పని దినాలు కల్పించడం జరిగిందని ఉపాధి హామీ ఎపిఓ తెలిపారు ట్రాన్స్కో ఏఈ నిరంజన్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో వైర్లు కిందకు వేలాడుతున్నాయని గ్రామస్తులు తెలపడంతో అందుకు సంబంధించిన నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని త్వరలో మంజూరైన వెంటనే వాటి పనులను చేపడతామని తెలిపారు జల వనరుల శాఖ ఏఈలు పెంచలయ్య పుల్లయ్యలు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను వివరించారు ఈ సందర్భంగా పెద్దబీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని తూములకు చెక్కలు ఏర్పాటు చేయాలని కోరారు చిరమణ ఏఎస్పేట పీహెచ్సీ డాక్టర్లు జ్యోతి రాణి మంజులమ్మ లు మాట్లాడుతూ ఇమ్యునైజేషన్ ఆరోగ్యపరంగా ప్రభుత్వం అందజేస్తున్న సేవల గురించి వివరించారు ఈ సమావేశానికి ఆర్డబ్ల్యూఎస్ ఆర్టీసీ ఆర్ అండ్ బి వ్యవసాయ శాఖ అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు అలాగే ఏఎస్ పేట లోని హిందూ స్మశానానికి బోరు ఏర్పాటుకు సభ్యులు ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ రాష్ట్రచేనేత జౌళి శాఖ డైరెక్టర్ ఆదిలక్ష్మి హౌసింగ్ ఏఈ వినోద్ ఏవో శ్రీనివాసులు ఎంపిటీసీ సభ్యులు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# బిజెపి దళిత మోర్చా అధ్యక్షులుగా యల్లంటి శ్రీనివాసులు ఎన్నిక

### దళితులకు అండగా ఉంటాం ...

### మండల బిజెపి అధ్యక్షులు విజయ బాస్కర్ రెడ్డి



**చేజర్ల మేజర్ న్యూస్** మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో భారతీయ జనతా పార్టీ చేజర్ల మండల అధ్యక్షుడు గుండాల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదు కుటుంబాలును బిజెపి పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు మీసాల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో పలువురు చేరడం జరిగింది. మండల భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా అధ్యక్షులుగా యల్లంటి శ్రీనివాసులు దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా నేలటూరి జయ రామయ్యలను ఎన్నుకోవడం జరిగినది. దళిత మోర్చా మండల అధ్యక్షులు యల్లంటి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందని దళిత మోర్చా అధ్యక్షులుగా నన్ను నియమించడం పట్ల మండల బిజెపి నాయకులకి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు. అలాగే మండలంలో ఉన్న దళితులందరికీ అందుబాటులో ఉండి దళితులకు అండగా ఉంటామన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు దారి మళ్లించడం పట్ల దళితులు తీవ్రంగా నష్టపోయారని ఈ ప్రభుత్వంలో కూడా అలాంటి పరిస్థితి రాకుండా దళితుల పట్ల గట్టి పోరాటం చేసి దళితులకు అందవలసిన ఎస్సీ నిధులను సాధించు కోవడంలో గట్టిగా పోరాటం చేస్తామని మండల దళితులకు భరోసాన్నిచ్చారు. భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర దామోదర్ దాస్ మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భముగా ఒకరికొకరు స్వీట్లు పంపిణీ చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు మాట్లాడుతూ బిజెపి అంటే ఒక నమ్మకం ఒక గౌరవం అభివృద్ధికి దగ్గరగా ఉండే పార్టీ అని పేర్కొన్నారు. ఈ మండలంలో గత ఐదు సంవత్సరాలు దళితుల వెంట నడిచి వారి సమస్యలను తీర్చడంలో గట్టి పోరాటం చేశామని తెలియజేశారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఈ ప్రభుత్వంలో అటువంటి పరిస్థితి రాకుండా దళితులకు దగ్గరగా భారతీయ జనతా పార్టీ ఉందని ఆ దిశగానే చేజర్ల మండలంలో దళితులకు అండగా ఉండేందుకు దళిత మోర్చా అధ్యక్షులుగా దళితులను ఎన్నుకోవడం పట్ల దళితులకు భారతీయ జనతా పార్టీ చాలా దగ్గరగా ఉందని తెలిపారు. దళితుల పక్షాన ఉండి గట్టి పోరాటం చేసి వారికి అందవలసిన సంక్షేమ పథకాలు అందేలా వెన్నంటే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వెంకట రామా నాయుడు మోహన్ మండల ప్రధాన కార్యదర్శులు లాలి వెంకటయ్య కామంచి భద్రయ్య ముస్లిం మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు సయ్యద్ కాలేషా గోమసాని రామచంద్రయ్య యనమల రవీంద్రారెడ్డి కప్పల పెంచలయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆనం ను కలిసిన కంచర్ల కాటంరెడ్డి




**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని ఏఎస్ పేట మండలం చీరమన మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరి నాయుడు మండల టిడిపి నాయకులు కాటంరెడ్డి నరసింహారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు నెల్లూరులోని ఆనం నివాసానికి వెళ్లి ఆత్మకూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆనం రామనారాయణ రెడ్డిని శాలువా కప్పి బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిరమణ గ్రామానికి చెందిన నాగరాజు విజయ్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆనం ను కలిసిన దర్గా పీఠాధిపతులు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని దర్గా పీఠాధిపతులు సోమవారం ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పీఠాధిపతులు సయ్యద్ సాని సాహెబ్, సయ్యద్ మజీద్ సాహెబ్ వారి శిష్య బృందం ఆనంకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ, మండల ముస్లిం మైనారిటీ సమస్యల పరిష్కరణకు సహకారం అందించాలని వారు కోరారు. అన్ని సామాజిక వర్గాల సమాంతర అభివృద్ధికి వారికి తోడ్పాటును అందించేందుకు తన వంతు సహకారం ఉంటుందని ఆనం వారికి భరోసా ఇచ్చారు.

## మలేరియా వ్యతిరేక మాసోత్సవాల ర్యాలీ



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరంలో సోమవారం మలేరియా వ్యాధి వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్న నినాదాలతో ర్యాలీ పురవీధుల గుండా సాగింది. ప్రజలు తమ నివాసాల పరిసర ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలను వినియోగించాలని, వాంతులు విరోచనాలు స్వల్ప కాల జ్వరంపై అశ్రద్ధ వహించరాదని డాక్టర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్లు శ్రావణి, అశోక్, నాగేంద్ర, హెల్త్ అసిస్టెంట్లు ప్రసాద్, షబ్బీర్, పెంచల్ రెడ్డి, అబ్దుల్ ఖాదర్, ల్యాబ్ టెక్నీషియన్ మీరా మొహిద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్ కే ఖాదర్బాషా, పి హెచ్ ఎన్ సుబ్బమ్మ, హెల్త్ సూపర్వైజర్లు శ్యామలమ్మ సత్యవతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదినవేడుకలు



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయగిరి లోని తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు చింతనబోయిన బయన్న యాదవ్ ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి %వీణ% హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజున వేడుకలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు చింతబోయిన శివ రియాజ్ ,బొజ్జ నర్సింహులు, నల్లిపోగు రాజా నర్సింహులు, గడ్డం శ్రీనివాసులు, అక్కమ్మ,మాభాష,పెద్దవెంకటయ్య, మేస్త్రి వేంకటేశ్వర్లు,మట్ల రామయ్య, నవాజ్, కాన్షా,సుబ్బయ్య,నాగయ్య, సుహైల్,హరీష్ యాదవ్, యలమందల వేంకటేశ్వర్లు,వెంకటేష్,కాంతరావు,ఈశ్వర్, సురేష్ ,రామ్మోహన్,కొండలరావు, ఆల రమేష్, శివకృష్ణ,మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరుని కలిసిన కాకర్ల కుటుంబ సభ్యులు



**వింజమూరు మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని ఉదయగిరి తెలుగుదేశం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గంలోరెండు సంవత్సరాల క్రితం ట్రస్టును ఏర్పాటుచేసి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తూ ప్రజాభిమానాన్ని పొందుతూ పార్టీ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు భవిష్యత్తులో అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజలతో మమేకమై అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అప్పుడే పార్టీకి మీకు శుభం కలుగుతుందని తెలిపారు

## ఘనంగా పార్వేట ఉత్సవం.



**చేజర్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చేజర్ల గ్రామం దక్షిణపు వీధి రామాలయం వార్షిక ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు సోమవారం నిర్వాహకులు పారుపేట ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామివారిని అశ్వ వాహనంపై ఉంచి ప్రత్యేక పరిమళ పుష్పాలతో విశేషాలంకరణ చేసి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఊరి బయట సాంప్రదాయ పద్ధతి లో పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ కార్యక్రమాన్ని ముగించారు. పార్వేట ఉత్సవంలో యువకులు, భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. నిర్వాకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రైవేటు పాఠశాలలకు అన్ని అనుమతులు తప్పనిసరి



## ఎంఈఓ ఎస్కే మస్తాన్ వలి

**సీతారామపురం మేజర్ న్యూస్** ప్రైవేటు పాఠశాలలకు అన్ని అనుమతులు తప్పనిసరిగా ఉండాలని సీతారామపురం ఎంఈఓ ఎస్కే మస్తాన్ వలి తెలిపారు . సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సీతారామపురం మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో పునః ప్రారంభంలోపు అన్ని ప్రైవేటు పాఠశాలకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని అనుమతులు ఉన్నాయా లేవా అని తనిఖీ చేసి నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిస్తామని తెలిపారు. . అన్ని నిబంధనలు ల ఆయా పాఠశాలకు తప్పనిసరిగా ఉన్నాయా ప్రధానంగా పాఠశాలకు రికగ్నిషన్ గుర్తింపు గడువు పరిశీలించామని తెలిపారు. ప్రధానంగా విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు సక్రమంగా ఉండాలని సౌండ్ పొల్యూషన్ లేకుండా ఉండాలని పంచాయతీ పరిమిషను తీసుకొని ఉండాలని ,స్కూలు రికగ్నేషను రెన్యువల్ చేయించి, ఉండాలని తెలిపారు.మండలంలోని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి మండల వారీగా బృందాలను ఏర్పాటు చేశారని తెలిపారు.కమిటీలో ఎంఈఓ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు ఉంటారని వారి ద్వారా ఈ తనిఖీలు జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు కే శ్రీనివాసులు, బస్నేనిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, సిఆర్పి కులారి వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు

# వ్యవస్థల పతనానికి సజ్జల కారణం... కల్లూరి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనం కావడానికి నిర్వీర్యం కావడానికి ప్రధాన కారణం సజ్జల రామకృష్ణారెడ్డి అని ఉదయగిరి మండల వైసీపీ సర్పంచుల సంఘం అధ్యక్షులుకల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డికి సామాన్య ప్రజలకు అడ్డుగోడగా నిలిచి నేడు ప్రభుత్వాన్ని ఈ గతికి తీసుకొచ్చిన ఘనుడు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తన అభివృద్ధి కోసం తన సొంత వ్యాపార లావాదేవీల కోసం ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డిని పావుగా వాడుకుంటూ కుటిల రాజకీయాలు చేసి పార్టీని కనుచూపుమేర లేకుండా చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన సజ్జలకు క్షమాభిక్ష లేదని అతన్ని ఏ ఒక్క వైసీపీ కార్యకర్త కానీ నాయకుడు కానీ క్షమించదని ఆయన అన్నారు. వైసిపి పార్టీని తిరిగి బతికించుకునే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి మీద ఎలాంటి కోపం లేదని ఆ విధంగా తయారుచేసింది సజ్జల రామకృష్ణారెడ్డి తో పాటు మరికొంతమందేనని చేసిన తప్పులకు పరిహారం అందుకొక తప్పదని ఇంతవరకు బిల్లులు అందకుండా చేసిన ఘనత కూడా సజ్జలదేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కుటిల రాజకీయాలు నడిపే వ్యక్తులను పార్టీ నుంచి బహిష్కరించాలని ఆయన సూచించారు.రాష్ట్రం లో సర్పంచ్ ల హక్కులు కాలరాసి స్థానిక సంస్థల దివాలా కు కారణం అయ్యాడని అక్రమంగా దోచుకున్న వేల కోట్లలో రాష్ట్రం లోని సర్పంచ్ లకు పంచాయతీ లకు వాటా ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## ప్రైవేటు పాఠశాలల తనిఖీ

## డి ఈ ఓ సూచనలు



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని ప్రైవేటు పాఠశాలలను సోమవారం ఆత్మకూరు డివిజన్ డి ఈ ఓ గోపాల్ తనిఖీలు చేశారు. వికాస్, శాంతినికేతన్, లిటిల్ ఏంజెల్స్ ప్రైవేటు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల తరగతి గదులను, పాఠశాలల వాహనాల ఫిట్నెస్ అనుమతులు, ఉపాధ్యాయుల అర్హతలు, ప్రభుత్వ గుర్తింపు ధ్రువీకరణ పత్రాలు తదితర విషయాలపై పరిశీలనలు తనిఖీలు జరిగాయి. ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి విద్యార్థుల ఫీజులు, తరగతి గదిలో విద్యార్థుల సంఖ్య, కండిషన్లో వాహనాలు, వ్యాయామ విద్యకు ఇవ్వవలసిన ప్రాధాన్యత విషయాలపై ఆయన పాఠశాలల యాజమాన్యాలకు సూచనలు, ఆదేశాలు చేశారు. కార్యక్రమంలో ఎంఏవోలు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎం.వి జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.



సంగం లో స్పెషల్ పార్టీ పోలీస్ లతో మార్చ్ ఫాస్ట్ నిర్వహించిన సీఐ రవి నాయక్,ఎస్సై నాగార్జున రెడ్డి

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఆవులు మృతి



**మర్రిపాడు మేజర్ న్యూస్:** నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు మండలం రాజుపాలెం వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని 5 ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. జమ్మలమడుగు నుంచి నెల్లూరు వైపు వస్తుండగా ఆ ప్రదేశం వద్ద అకస్మాత్తుగా ఆవులు మంద రహదారికి అడ్డంగా వచ్చాయి. దీంతో బస్సు ఆవులను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని ఆర్టీసీ డ్రైవర్ తో పాటు ప్రయాణికులు తెలిపారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సురక్షితం కావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## సంగం కొండ మలుపు వద్ద రోడ్డు ప్రమాదం



**సంగం మేజర్ న్యూస్** ముందు వెళ్తున్న గేదెలను తప్పించబోయి కారు వెనుక భాగం లో ఢీకొట్టి బోల్తా పడిన సిమెంట్ ట్యాంకర్ డ్రైవర్ కి స్వల్ప గాయాలు.. గేదె మృతి

# కావలి నియోజకవర్గం

## గర్భవతులు రక్తహీనతను అధిగమించాలి. డాక్టర్. రమ్య .



**కావలి మేజర్ న్యూస్:**సమాజంలో గర్భవతులు, బాలింతలు సమతుల్యమైన ఆహారం తీసుకుని రక్తహీనతను అధిగమించాలని అర్బన్ హెల్త్ సెంటర్ లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకంపై వైద్యాధికారి డాక్టర్ రమ్య పేర్కొన్నారు. పట్టణంలోని వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో డాక్టర్ రామ్ సెంటర్సహకారంతో స్త్రీలు ఆరోగ్యం పై అవగాహన సదస్సు ను సోమవారం నిర్వహించి, ఆమె మాట్లాడుతూ, గర్భవతులు ప్రత్యేకంగా ఆకుకూరలు పాలు గుడ్లు, పళ్ళు ఎక్కువగా తీసుకొని ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. మరో అతిధి లింగ నిద్దరణనిషేధ చట్టం కావలి సలహా కమిటీ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి మాట్లాడుతూ వివక్షత లేకుండా పెంచాలన్నారు. అలాగే పాల్పడకుండా లింగ నిద్దరన నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. డాక్టర్ రామ్ సెంటర్ఛైర్మన్ డి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతినెల గర్భవతులకు 9వ తేదీన టానికులు క్యాల్షియం ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ ఏఎన్ఎం మయూరి ఆశా వర్కర్లు గర్భవతులు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు.



**బోగోలు మేజర్ న్యూస్:–**కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) ని సోమవారం ముసునూరులోని ఆయన నివాసంలో సీనియర్ న్యాయవాదులు కుంచాల రాజేష్ మరియు ఇర్ల వెంకటరమణయ్య వారి మిత్రబృందం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పదవిలో లేకున్నా ప్రజలకు ఎన్నో సేవలందించిన కావ్య కృష్ణారెడ్డి నీ నియోజకవర్గ ప్రజలు శాసనసభ్యులుగా ఎన్నుకున్నారని.ప్రజలు ఆయనపై నమ్మకం ఉంచి అధిక మెజారిటీతో గెలిపించారని కావలి కనకపట్నం అవ్వాలంటే కావ్యతోనే సాధ్యమని న్యాయవాదులు తెలిపారు.

## ఆదరణ కేంద్రంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు.



**బోగోలు మేజర్ న్యూస్:–** బోగోలు మండలం మంగమూరు ఆదరణ కేంద్రంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదరణ కేంద్రంలోని సభ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మా అభిమాన సినిమా హీరోగా రాజకీయ నాయకుడు నందమూరి బాలకృష్ణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆదరణ కేంద్రంలో పుట్టినరోజులు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల సురేష్,అశోక్ నాయుడు. ప్రేమల ఫిలిప్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా నందమూరి బాలయ్య బాబు ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు ఎద్దుల రవి నెల్లూరు జిల్లా బాలయ్య అభిమానులు కావలి బాలయ్య బాబు వీరాభిమాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే కావ్య ఆధ్వర్యంలో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం హిందూపురం ఎమ్మెల్యే మరియు సినీ హీరో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అభిమానుల మధ్య టిడిపి నాయకులు కార్యకర్తలు మధ్య భారీ కేకును కట్ చేసి సంతోషంతో అభిమానులకు పంచి పెట్టడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఒక ప్రభంజనం సునామీ లాగా దూసుకుపోయిందని రాష్ట్రం గడ్డు పరిస్థితుల నుంచి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు.

## బి,ఎం,ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడ పరికరాలు పంపిణీ



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం రైల్వే ఇంగ్లీష్ మీడియం క్రీడా మైదానంలో బి,ఎం,ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ క్రీడాకారులు ఎస్ ఏ నవీద్ పర్యవేక్షణలో నెల రోజులు పాటు నిర్వహించిన ఫుట్బాల్ వేసవి క్రీడ శిక్షణ శిబిరం ముగిసింది శిబిరంలో పాల్గొన్న 70 మంది క్రీడాకారులకు ఫుట్బాల్ షూస్ జెర్సీ బనియన్ షార్ట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఏఎంసీ చైర్మన్ నెల్లూరు వాకర్స్ అసోసియేషన్ గవర్నర్ దేవరాల సుబ్రహ్మణ్యం పాల్గొని పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి చెందినదని 30 సంవత్సరాల నుంచి నిర్విరామంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. బిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ బీద మస్తాన్ క్రీడాకారులకు ప్రతిఏత వివిధ పరికరాలు అందిస్తూ వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా ఎస్ ఏ నవీద్ బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సర్జన్ రాజ్ సీనియర్ క్రీడాకారులు రవికాంత్ పాల్గొన్నారు శిక్షకులుగా అఖిల్ వ్యవహరించారు. నిర్వాహకులు నైన్ ఎల్ దీపు పండు మోజెస్ పాల్గొన్నారు.

## టపాసులు గోడౌన్ లో అగ్నిప్రమాదం, ఇద్దరికీ గాయాలు ఒకరికి పరిస్థితి విషమం.





**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని సుమంత్ ఫైర్ వర్క్ టపాసుల గోడౌన్ లో అగ్నిప్రమాదం సంభవించింది.గత రెండు రోజులు గోడౌన్ లో కరెంటు లేకపోవటం మరమ్మత్తులు నిర్వహిస్తున్న సందర్భంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి ఒకరి పరిస్థితి విషమం. క్షతగాత్రులను వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న అగ్నిమాపూర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## కావలి మున్సిపల్ కమిషనర్ ను సస్పెండ్ చేయాలి.

### దామ అంకయ్య డిమాండ్.




**కావలి మేజర్ న్యూస్:**చట్టబద్ధత లేకుండా ప్రభుత్వ, కలెక్టర్ అనుమతులు లేకుండా 27 మంది కొత్త కార్మికులను విధులలో తీసుకొనే అధికారం మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ లేదని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కొంత ప్రలోభాలకు ఆశపడి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పారనో 27 మంది కొత్తవారిని మున్సిఫల్ కార్మికులుగా చేర్చుకొని 10 మందికి జీతాలు వ్రాయడం చట్ట విరుద్ధం అన్నారు. మున్సిపల్ కార్మికులుగా కొత్తవారిని చేర్చుకోవాలంటే మున్సిపల్ తీర్మానం ఉండాలన్నారు. అలా లేని ఎడల మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో తీర్మానించి జిల్లా ఆఫ్కాస్ కు పంపించాలన్నారు. ఆఫ్కాస్ లో ఆమెదించి కలెక్టర్ పరిశీలించాక రాష్ట్ర ఆఫ్కాస్ కు పంపిస్తారన్నారు.ఆ తరువాత అక్కడ ఆమెదించి ప్రభుత్వ అనుమతి తీసుకుంటారు న్నారు. ఇది ఏమి లేకుండా మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ 27 మంది కార్మికులను చేర్చుకొని వారికి జీతాలు ఎలా పెడతారని ప్రశ్నించారు. జిల్లా ఆఫ్కాస్ లో సమాచారం తెలుసుకున్నా వీరు ఎవరు పేర్లు అక్కడ లేవని తెలిపారన్నారు. మున్సిపల్ కమిషనర్ ముమ్మాటికీ ఇది ప్రభుత్వాన్ని మోసం చేయటమేనని తెలిపారు. ఈ విషయం పై నూతన ప్రభుత్వానికి తెలియజేసి త్వరలో కోర్టుకు కూడా వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు చేవూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం


- భారత్ నుంచి అత్యధిక గ్రాంట్లు, రుణాలు పొందిన దేశంగా భూటాన్ నిలిచింది.
- చందమామ అంతర్భాగంలో శీతలీకరణ ప్రక్రియ ఫలితంగా కుంచించుకుపోతున్నట్లు తేలింది. ఈ క్రమంలో ఏర్పడే సంకోచాలతో చంద్రుడి ఉపరి తలంపైనా ముడతలు పడుతున్నాయి. సాంకేతిక పరిభాషలో 'పీడన భ్రంశం'గా పిలిచే ఈ ముడతలు ప్రాథమికంగా చంద్రుడి భౌగోళిక స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. గత కొన్ని లక్షల సంవత్సరాల కాలంలో చందమామ దాదాపు 150 అడుగుల మేర చిక్కిపోయాడని తాజా అధ్యయనంలో వెల్లడైంది.
- ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ మైనపు బొమ్మను న్యూయార్క్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ఆవిష్కరించారు.
- స్టార్టప్ కంపెనీ న్యూరాలింక్ మనిషి మెదడులో విజయవంతంగా చిప్‌ను ఇన్‌స్టాల్ చేసింది. మనిషి శక్తి సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు పార్కిన్‌సన్ వంటి వ్యాధులను నివారించేం దుకు మాన వుడి మెదడులో చిప్ అమర్చినట్లు టెస్లా సీఈవో ఎలాన్‌మస్క్ తెలిపారు.
- పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు తోషఖానా అవినీతి కేసులో కోర్టు 14 ఏళ్ల జైలుశిక్షను విధించింది.
- అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో లగ్జరీ వస్తువుల కంపెనీ ఎల్‌వీఎంహెచ్ చైర్మన్, సీఈవో బెర్నార్డ్ ఆర్నాల్ట్ (74) మరోసారి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. ఇప్పటివరకు ఆ స్థానంలో ఉన్న స్పేస్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని బెర్నార్డ్ దక్కించుకున్నట్టు ఫోర్బ్స్ వెల్లడించింది.
- 115 దేశాలకు చెందిన క్యాన్సర్ రిపోర్టును డబ్ల్యూహెచ్‌వో రిలీజ్ చేసింది. కేవలం 39 శాతం దేశాలు మాత్రమే క్యాన్సర్ చికిత్స గురించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా రెండు కోట్ల మందిలో కొత్తగా క్యాన్సర్‌ను గుర్తించారు. 97 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు.
- గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న నమీబియా అధ్యక్షుడు హేజ్ గింగోబ్ (82) విండ్‌హోక్‌లోని లేడీ పోహంబా ఆస్పత్రిలో కన్నుమూశారు.
- ప్రపంచవ్యాప్తంగా నమోదు అవుతున్న మరణాల్లో 24% పర్యావరణ మార్పుల కారణంగానే జరుగుతున్నాయి అని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా చనిపోతున్న ప్రతి నలుగురు లో ఒకరు కాలుష్యం కారణంగానే అని తాజా సర్వే రిపోర్ట్ పేర్కొంది.
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) రాజధాని అబుదాబిలో సుమారు 27 ఎకరాల్లో ఏడు గాలి గోపురాలతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బీఏపీఎస్ ఆలయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ దేవాలయం అరబ్ దేశా ల్లోనేగాక మిడిల్ ఈస్ట్‌లోనే అతిపెద్ద దేవాలయం.
- వెయ్యి డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకునే మెటీరి యల్‌ను కొరియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ పరిశోధకుల బృందం అభివృద్ధి చేసింది. విమాన యానం, అంతరిక్ష ప్రయోగాలు, సోలార్ ప్యానెల్ తయారీ.. తదితర వాటిల్లో కొత్త మెటీరియల్ ఉప యోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. టంగ్ స్టన్, నికెల్, టైటానియం నైట్రేడ్ లోహాలతో తయా రైన ఈ కొత్త మెటీరియల్.. అత్యధిక వేడి, అతినీల లోహిత కిరణాల రేడియోషన్‌ను తట్టుకోగలదని పరి శోధకుల బృందం తెలిపింది.
- భారతీయులకు వీసా మినహాయింపు ఇచ్చే దేశాల జాబితాలో తాజాగా ఇరాన్ చేరింది.
- భారత్-మయన్మార్ మధ్య ఉన్న 1,643 కిలోమీటర్ల సరిహద్దులో కంచె ఏర్పాటు చేయాలని నిర్ణయించి నట్టు భారత హోం శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.
- ఆఫ్రికన్ దేశం జాంబియా కలరా కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. వేలాది మంది ప్రజలు ఈ అతిసార వ్యాధి బారినపడ్డారు.
- ప్రపంచవ్యాప్తంగా ఏడాది అంతా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. గడిచిన 12 నెలలలో భూభాగం అంతటా 1.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి.
- ఆస్ట్రేలియా సెనేట్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి వ్యక్తిగా వరుణ్ ఘోష్ రికార్డు సృష్టించారు.
- పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ చరిత్ర సృష్టించింది. గ్రామీ మ్యూజిక్ అవార్డుల్లో కొత్త చరిత్రను లిఖించింది. బెస్ట్ ఆల్బమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ఆమె నాలుగోసారి కైవసం చేసుకున్నది. గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం లో మిడ్‌నైట్స్ ఆల్బమ్‌కు ఆ అవార్డు దక్కింది.
- పాకిస్థాన్‌లో నేషనల్ అసెంబ్లీ, ప్రావిన్షియల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ రాలేదు. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతు ఇస్తున్న స్వతంత్ర అభ్యర్థులు 93 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. నవాజ్ షరీఫ్ సారథ్యంలోని పాకిస్థాన్ ముస్లింలీగ్, నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ 75 సీట్లతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే పాక్ జనరల్ అసెంబ్లీలో 134 స్థానాల్లో మెజారిటీ అవసరం.



- పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు పీపీపీ, పీఎం ఎల్-ఎన్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. సంయుక్త మీడియా సమావేశంలో పీపీపీ చైర్మన్ బిలావల్ భుట్టో-జర్దారీ, పీఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ (72) ప్రధాని పదవిని చేపడతారని చెప్పారు. పీపీపీ కో-చైర్మన్ అసిఫ్ అలీ జర్దారీ (68) దేశాధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తారని తెలిపారు.
- అమెరికాలో న్యూయార్క్‌లోని తూర్పు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా భారతీయ మూలాలున్న సంకేత్ జయేశ్ బల్సారా నియమితులయ్యారు.
- చిన్నారిపై లైంగిక దాడి జరిగిన కేసులో ఓ నింది తుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడం తీవ్ర వివాదానికి దారి తీసింది. ప్రతిపక్షాల విమర్శ లతో ఆ దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ తన పదవికి రాజీనామా చేశారు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విశ్వవిజేతలుగా నిలిచింది.
- స్ట్రాంజా మెమోరియల్ బాక్సింగ్ టోర్నీలో మహిళల 50 కిలోల ఫైనల్లో వరల్డ్ చాంపియన్ నిఖత్ మహిళల 66 కిలోల కేటగిరీలో భారత బాక్సర్ అరుంధతి , పురుషుల 48 కేజీలలో బరుణ్ సింగ్, రజత పతకాలు సాధించారు. పంగల్ 51 కిలోల పోరులో స్వర్ణ పతకం సాధించాడు. 57 కిలోల విభాగంలో సచిన్ పసిడి పతకం సాధించాడు.
- యుఎస్‌కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన దేశా ధినేతల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలిచారు. భారతదేశంలో 78 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరుకుంటుండగా.. 18 శాతం మంది మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మోదీ తర్వాతి స్థానంలో మెక్సికో ప్రెసిడెంట్ మాన్యుయెల్ లోపేజ్ ఒబ్రాడోర్ నిలిచారు. ఆయన నాయకత్వాన్ని 65 శాతం మంది ప్రజలు ఆమోదిస్తుండగా.. 29 శాతం మంది తిరస్కరిస్తున్నారు. ఆ తర్వాత 63 శాతం రేటింగ్‌తో అర్జెంటీనా ప్రధాని జావీర్ మిలే మూడో స్థానంలో, 52 శాతం రేటింగ్‌తో పోలాండ్‌కు చెందిన డొనాల్డ్ టస్క్ నాలుగో స్థానం, స్విట్జర్లాండ్ ప్రధాని వియోలా అమ్‌హర్డ్ 51 శాతం రేటింగ్‌తో ఐదో స్థానంలో నిలిచారు. బ్రెజిల్‌కు చెందిన లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకు చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా ఆరు, ఏడు స్థానాల్లో నిలిచారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ జాబితాలో 11వ స్థానంలో నిలిచారు.
- ప్రపంచంలో తొలిసారిగా కలపతో తయారుచేసిన ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ(నాసా), జపాన్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజెన్సీ(జాక్సా) ప్రణాళికలు రూపొందించాయి.
- మెదడు సంకేతాల్ని చదివే ఒక స్మార్ట్‌బ్యాండ్‌ను తీసుకొస్తున్నట్టు ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ప్రకటించారు.
- ప్రపంచంలోనే అతి పొడవైన వ్యక్తి సుల్తాన్ కోసెన్(8 అడుగుల 2.8 అంగుళాలు), పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే(2 అడుగుల 0.75 అంగుళాలు) అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుర్కియేకు చెందిన సుల్తాన్, భారత్‌కు చెందిన జ్యోతి ఒక ప్రాజెక్టుపై చర్చించేందుకు కలిశారు.
- అవినీతి కేసులో పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్టా తన పదవికి రాజీనామా చేశారు.
- భారత సంతతి బ్రిటన్ పౌరుడు, మీడియా ప్రము ఖుడు డాక్టర్ సమీర్‌షా 'బీబీసీ' చైర్మన్‌గా ఎంపికయ్యారు.
- భారతీయుల కోసం దుబాయ్ ఐదేళ్ల మల్టిపుల్ ఎంట్రీ వీసాను ప్రవేశపెట్టింది.
- అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో సోషల్ మీడియాపై కొత్త చట్టాన్ని రూపొందించారు. 16 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు ఆ కొత్త బిల్లు ప్రకారం సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌లను వాడరాదు. ఆన్‌లైన్ వల్ల పిల్లల మానసిక స్థితి ప్రభావం పడకుండా ఉండేందుకు ఫ్లోరిడా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.
- ఎలిజబెత్-2 రాణి వాడిన ఈ రేంజ్ రోవర్ కారును భారత వాణిజ్యవేత్త, పూనావాలా గ్రూప్ ఎండీ యోహాన్ పూనావాలా సొంతం చేసుకున్నారు.
- భారత్‌తో దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ.. చైనా పరిశోధక నౌక షియాంగ్ యాంగ్ హాంగ్-03 మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించింది. 4,300 టన్నుల బరువున్న ఈ నౌక హిందూ మహాసముద్రం అడుగు భాగంలోని ఉపరితలంపై పరిశోధన చేయనున్నట్లు సమాచారం. ఫలితంగా ఇక్కడి సముద్ర జలాల్లో జలాంతర్గాముల సంచారానికి అవసరమైన మార్గా లను గుర్తించే అవకాశం బీజింగ్‌కు లభిస్తుంది. ఈ తరహా చైనా నౌకలు గతేడాది వరకు శ్రీలంకలో లంగరేశాయి. కానీ, ఈ సారి కొలంబో ఇందుకు అంగీకరించలేదు.
- పాకిస్థాన్ ప్రధానమంత్రిగా షెహబాజ్ షరీఫ్ రెండోసారి ఎన్నికయ్యారు. పాక్ జాతీయ అసెంబ్లీలో 336 మంది సభ్యులు గల సభలో పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్(పీఎంఎల్-ఎన్) అభ్యర్థి షెహబాజ్ షరీఫ్ 201 ఓట్లు సాధించారు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అభ్యర్థి ఒమర్ ఆయుబ్ ఖాన్‌కు 92 ఓట్లు వచ్చాయి. దీంతో పాకిస్థాన్ 24వ ప్రధానమంత్రిగా 72ఏళ్ల షెహబాజ్ షరీఫ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.



- చైనాలో మరో అత్యాధునిక, సూపర్ సోనిక్ అల్ట్రా హైస్పీడ్ ట్రైన్‌ను అభివృద్ధి చేశారు . ఆకృతిలో రైలును పోలి, వేగంలో విమానానికి తీసిపోని ఈ ట్రైన్‌కు 'టీ-ఫ్లైట్'గా నామకరణం చేశారు. దీనికి చక్రాలు ఉండవు. ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ శక్తితో ట్రాక్‌పై గాలిలో తేలియాడుతూ నడుస్తుంది. వుహాన్ నుంచి బీజింగ్ (వెయ్యి కిలోమీటర్లు)కు అరగంటలో చేరుకొంటుంది. రైలుకు అవసరమైన శక్తిని సోలార్ ప్యానెల్స్ అందిస్తాయి. ఈ రైలు ప్రస్తుత వేగం గంటకు 623 కి.మీ అప్‌గ్రెడేషన్ అయ్యాక గంటకు 2 వేల కి.మీ వరకు ఉంటుంది. టీ-ఫ్లైట్ ప్రత్యేక ట్యూబ్ గుండా ప్రయాణిస్తుంది.
- వివిధ రంగాలలో చేపట్టిన దాతృత్వ కార్యక్రమాలకు ప్రముఖ దాత, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌కు ప్రతిష్టాత్మకమైన కేఐఎస్ఎస్ (కిస్) మానవతా అవార్డు-2023ను ప్రదానం చేసింది.
- గాజా నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్న 100 మంది పాలస్తీనియన్లు మృతి చెందగా, 740 మంది గాయపడ్డారు.
- భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీల్ భారతీ మిట్టల్‌కు బ్రిటన్ ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ పురస్కారం వరించింది.
- సీనియర్ పీఎంఎల్-ఎన్ నాయకురాలు, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కూతురు మరియం నవాజ్(50) పంజాబ్ ప్రావిన్స్‌కు తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఎన్నికై రికార్డు సృష్టించారు
- ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో పాలస్తీనా ప్రధాని మొహమ్మద్ సయ్యే రాజీనామా చేశారు.
- 'సజాతి ధ్రువాలు వికర్షించుకుంటాయి.. విజాతి ధ్రువాలు ఆకర్షించుకుంటాయి' అనేది ఇంతకాలంగా భౌతిక శాస్త్రంలో ఉన్న ప్రాథమిక సిద్ధాంతం. అయితే, ఇప్పుడు యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకులు ఈ సిద్ధాంతం తప్పని రుజువు చేస్తున్నారు. సజాతి కణాలు సమూహంగా ఏర్పడుతున్నట్టు పరిశోధకులు తేల్చారు. ద్రావకంలో ఒకే రకంగా చార్జ్ చేసిన సజాతి కణాలు కూడా పరస్పరం ఆకర్షిస్తాయని తేలింది. ద్రావకం స్వభావం, ఆమ్లత్వాన్ని బట్టి ఇది ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. నీటిలో విజాతి కణాలు సమూహంగా ఏర్పడితే, ఇథనాల్‌లో సజాతి కణాలు సమూహంగా ఏర్పడుతున్నాయి. ఈ అధ్యయన వివరాలు నేచర్ నానోటెక్నాలజీ అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.



## ఇది సామాన్యుడి విజయం



**నెల్లూరు (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో రగులుతున్న అరాచక వైసీపీ పాలన తరిమి కొట్టేందుకు ప్రతి పౌరుడు జనసేనాని పవన్ కళ్యాణ్ మాట తీసుకొని ప్రతి ఒక్కరు ప్రజా కార్యకర్త గా తిరగబడ్డారు కిషోర్ గునుకుల నెల్లూరు సిటీ బాలాజీ నగర్ లో నివాసం ఉంటున్న జనసేన మద్దతుదారులు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ని వారి కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాయాన్ని చూసి ప్రతి పౌరుడు రగిలిపోయారని వారి అరాచకాలపై మీ పోరాటాన్ని మర్చిపోలేము అని తెలిపారు ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని వారు చెప్పిన మాటల్ని పాటించామని సామాన్యుడికి అన్యాయం జరిగితే జనసేన పార్టీ ఒకటి ఉందని మేము ధైర్యంగా చెప్పుకోగలుగుతున్నామని తెలిపారు రానున్న రోజుల్లో జనసేన పార్టీ తరఫున జరిగే ఏ కార్యక్రమానికైనా మేము వస్తామని జరగబోవు లోకల్ బాడీ ఎలక్షన్లు కూడా మద్దతుగా నిలుస్తామని తెలిపారు ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ ఏ పార్టీలవైపు చూడని వారిని సైతం జనసేన వైపు చూసేటట్లు చేశారు జనసేన పవన్ కళ్యాణ్ రాజకీయం అంటే ఒక బాధ్యతని గుర్తు చేశారు అందుకే ఈరోజు సామాన్యులంతా జనసేన కు మద్దతు తెలిపారు ప్రజా ప్రభుత్వానికి ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ప్రజలందరికీ పేరుపేరునా అభినందనలు ప్రజా ప్రభుత్వం లో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలతో పాటు జనసేన పార్టీ నాయకులకి కూడా అభినందనలు తెలపడం సంతోషంగా ఉంది కూటమి ప్రభుత్వంలో సమస్యలు ఏమున్నా కూడా దృష్టికి తీస్తే నాయకులతో చర్చించి పరిష్కార మార్గాలను చూపిస్తామని తెలిపారు నెల్లూరు సిటీ ఎమ్మెల్యే నారాయణ చాలా విజన్ ఉన్న నాయకులని ఒక నాయకుడు ప్రజా సమస్యలను గుర్తుతెరిగి ఉండాలని ప్రతి ఇంటిని పలకరించి వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు రానున్న రోజుల్లో ఆగిన అభివృద్ధిని పరుగులు తీయించి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజల జీవన పరిమాణాన్ని పెంచుతానని మాటిచ్చిన్నారు వారితో కలిసి పనిచేయడం గర్వంగా ఉందని తెలిపారు..

## పైప్ లైన్ రిపేర్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది.

### మేజర్ న్యూస్ ఎఫెక్ట్.



**కలువాయి, (మేజర్ న్యూస్ )జూన్ 10:** మండలకేంద్రంలోని సచివాలయం సముదాయం దగ్గరలోని పంచాయతీ కుళాయి నుండి లికై రోడ్డు పై నీరు ప్రవహిస్తున్న కుళాయిని పంచాయతీ సిబ్బంది మేజర్ న్యూస్ లో ఆదివారం పడకేసిన పారిశుధ్యం అనే శీర్షిక ప్రచురితమైన నేపథ్యంలో సోమవారం కుళాయికి మరమ్మత్తులు ప్రారంభించారు.గ్రామంలో పారిశుధ్యం, నీటి సమస్య లేకుండా చూడాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## వాత్సల్య విద్యార్థుల ప్రతిభా పాటవాలు అమోఘం

**నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్)** నెల్లూరు జనహిత వాత్సల్య ఆశ్రమంలో పదవ తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించటం అభినందనీయమనీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు అన్నారు మానవసేవయే మాధవసేవ సేవా సంస్థ ఆధ్వర్యంలో 18 విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కింద ఒక్కొక్కరికి రూ1000 అందజేశారు ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ సేవా సంస్థలోని ఉద్యోగులు అంతా కలిసి విద్యార్థులకు ప్రోత్సాహనందించే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారిని ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ ట్రెజరీ అధికారి ఎస్కే మసూద్ 5వేల రూపాయలు విలువైన సరుకులను ఫార్మసీ అధికారి భాను రేఖరేఖ రూ2000 విలువైన తినుబండారాలను విద్యార్థిని విద్యార్థులు అందించిన తెలిపారు ఈ కార్యక్రమంలో సభ్యులు బాలకృష్ణారెడ్డి రమణారావు కిరణ్ సక్కుబాయమ్మ వసంత పరిమళ వాత్సల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జిల్లాలో వీక్షించేందుకు 16 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు



**- జిల్లా నుంచి గన్నవరం వెళ్లేందుకు 32 ఆర్టీసీ బస్సులు**

**- అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ ల్కెటింగ్**

**- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్**

నెల్లూరు (మేజర్ న్యూస్ )విజయవాడ సమీపంలోని గన్నవరం కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ఈనెల 12న నిర్వహించనున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జిల్లా నుంచి ప్రజలు వీక్షించేందుకు 16 ప్రదేశాల్లో ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టరు వికాస్ మర్మత్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం సీఎంగా శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్ సమావేశం, సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టరు మాట్లాడుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా వీక్షించేందుకు నియోజకవర్గంలో రెండు ఎంపిక చేసిన ప్రదేశాల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని, మండపాల్లో తాగునీరు, స్నాక్స్ అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 16 ప్రదేశాల్లో ఈ ల్కెవ్ స్ట్రీమింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు బయలుదేరనున్నట్లు చెప్పారు. ఒక్కొక్క నియోజకవర్గానికి నాలుగు ఆర్టీసీ బస్సుల చొప్పున జిల్లాలో 32 బస్సులు కేటాయించామని, స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ఈనెల 11వ తేదీ రాత్రి 10 గంటలకల్లా బస్సులు బయలుదేరేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి బస్సుకు ఒక ఇన్‌చార్జిని నియమించాలన్నారు. ఈనెల 12వ తేదీ ఉదయానికి బస్సులు గుంటూరు చేరుకుంటాయని, అక్కడ కల్యాణ మండపంలో ఫ్రెష్‌అప్ అవడానికి, అల్పాహారం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పాసులు కలిగిన వారిని మాత్రమే బస్సుల్లో ఎక్కించాలని, పాసులను స్థానిక ఎమ్మెల్యే అందిస్తారని చెప్పారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ రాత్రి వరకు విద్యుత్ దీపాలను అమర్చి అందంగా ముస్తాబుచేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి సంబంధించి ఏర్పాట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్వో లవన్న డిఆర్డిఎ, డ్వామా పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, ఆర్టీసీ ఆర్ఎం శేషయ్య, ఎంపిడీవోలు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులు మారాలి.....!

**నెల్లూరు (మేజర్ న్యూస్ )**పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఉపాధ్యాయులు, ఫోన్లు, మీడియా 10% మాత్రమే కారకులు....!కానీ 90% కారకులు తల్లిదండ్రులే..!పిల్లల్ని గారాబం మరీ 'శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది.. పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢనమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమనే వారిని చాలా వరకు బద్ధకస్తుల్ని చేస్తుంది, వారిని నాశనం చేస్తున్నారు.

**ఇప్పుటి తరం 70% పిల్లలు..**

తల్లిదండ్రుల కారు, బండి తుడవమంటే తుడవరు. మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు.లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు.....కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.రాత్రి 10 గంటల లోపు పడుకుని, ఉదయం ఆరు లేదా ఏడు గంటల లోపు నిద్ర లేవమంటే లేవరు.గట్టిగా మాట్లాడితే ఎదురుతిరగబడి సమాధానం చెబుతారు.తిడితే వస్తువులను విసిరి కొడతారు.. ఎప్పుడయినా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్ లు, కూల్ డ్రింక్ లు, నూడుల్స్ ప్యాకెట్లు, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ లు కొనుగోలు చేస్తున్నారు.ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగటం లేదు.ఇల్లు ఊడ్చమంటే కోపాలు వచ్చేస్తున్నాయి. అతిథులు వస్తే కనీసం గ్లాసుడు మంచి నీళ్ళు ఇవ్వాలన్న ఆలోచన లేని అమ్మాయిలు కూడా ఉన్నారు.20 సంవత్సరాలు దాటిన చాలామంది ఆడపిల్లలకు వంట కూడా చేయడం రావటం లేదు.బట్టలు పద్ధతిగా ఉండాలి అంటే ఎక్కడలేని కోపం వీరికి. కల్చర్, ట్రెండ్, టెక్నాలజీ పేరిట వింతపోకడలు.వారిస్తే వెర్రి పనులు.....మనమే పిల్లలచేత అవన్నీ చేయించడం లేదు.కానీ కారణం మనమే......ఎందుకంటే మనకు అహం, పరువు, ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి.. చూసేవాళ్లకు మనం మంచి హోదాలో ఉండాలి, రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నారు.గారాబంతో పెరిగిన వారు మధ్యలో మారమంటే మారడం అస్సలు జరగదు.వారిని కష్ట పెట్టమని కాదు ఇక్కడ చెప్పేది.కష్టం గురించి తెలిసేలా పెంచండి......కష్ట%శీ%, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే.. వారికి జీవితం విలువ తెలియదు.ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వల్లే.. కొందరు యువత 15 ఏళ్లకే సిగరేట్స్, మందు, బెట్టింగ్, దొంగతనాలు, డ్రగ్స్, రేప్ లు, హత్యలు చేస్తున్నారు.మరికొంతమంది సోమరిపోతుల్లా తయారు అవుతున్నారు.

అభినయాలు కనపడడం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు.ఇలాగే ఉంటే కొంత కాలానికి తల్లిదండ్రులను గౌరవించే పద్ధతి కూడా లేకుండా పోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.భార్యకు వంట వండటం సరిగా రాదని నేటి యువత బిర్యానీలు, కర్రీ పాయింట్ ల వెంట పడుతూ చిన్న వయసులోనే గ్యాస్టిక్ అల్సర్, గాల్ బ్లాడర్ స్టోన్స్ , కిడ్నీ స్టోన్ ల బారిన పడుతున్నారు.

మరొక ఫ్యాషన్ ఏమిటంటే పెరుగు మజ్జిగ తీసుకుంటే వాంతులు చేసుకోవడం.కొన్ని ఆహార పదార్థాలు ఎంత ఆరోగ్యకరమైన కూడా వాళ్లకు అనవసరం.కాలేజీ పిల్లలు అయితే సరిగ్గా ఒక పిడికిలి పట్టేంత టిఫెన్, లంచ్ చిన్న బాక్సు రైస్.చాలామంది ఫ్రూట్స్ అసలు తినరు. గర్భవతులు అయిన

**తరువాత వారి బాధలు వర్ణనా తీతం....!**



టోటల్ మెడిసిన్ మీద డిపెండ్ అవడం, 100 లో 90 మంది సిజేరియన్ ద్వారా పిల్లల్ని కంటున్నారు అంటే వారి శారీరక పటుత్వం ఎంత పడిపోయిందో ఆలోచించండి.అలా ఉంటే పుట్టే పిల్లలు కూడాఏదో ఒక జన్యులోపంతో పుడుతున్నారు. 3వ తరగతి పిల్లాడికి సోడాబుడ్డి లాంటి కళ్ళద్దాలు..!5వ తరగతి వారికి అల్సర్, బీపీ లు.. 10 వ తరగతి దాటేలోపు ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చేస్తున్నాయి..వీటన్నికి కారణం మనం మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచకపోవడమే..!అందుకే తల్లిదండ్రులు మారాలి. రేపటి సమాజానికి ఏమి నేర్పుతున్నాం...?ఒక్కసారి ఆలోచన చేయండి.......సంస్కృతి సాంప్రదాయం అంటే ఏమిటి...?

లికేవలం గుడికి వెళ్లి%ా%పూజలు, ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాము, అది మాత్రమే కాదు సాంప్రదాయం అంటే.. అలా అనుకోవడం కొంత పొరపాటు.

పిల్లలకు....

బాధ్యత
మర్యాద
గౌరవం
కష్టం
నష్టం
ఓర్పు
సహనం
దాతృత్వం
ప్రేమ
అనురాగం
సహాయం
సహకారం
నాయకత్వం
మానసిక ధృఢత్వం కుటుంబ బంధాలు
అనుబంధాలు దైవ భక్తి

దేశ భక్తిఈ భావనలుసంప్రదాయాలు అంటే..!కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి.లిఇవన్ని అలవాటు అయితే ఆరోగ్యం, మానసిక పరిస్థితి, సామాజిక సృహ, ఉత్తమ జీవన విధానం వారికి అందించిన వారమవుతాం.